## ఆంధ్రప్రదేశ్ ఆదర్శ పాఠశాలల్లో 2026-27 విద్యా సంవత్సరములో 6వ తరగతిలోనికి ప్రవేశము కొరకు ప్రకటన

## నోటిఫికేషన్ :: తేది: 16-02-2026

ఆంధ్రప్రదేశ్ లోని 164 మోడల్ స్కూల్స్ (ఆదర్శ పాఠశాలల)లో 2026-27 విద్యా సంవత్సరమునకు '6'వ తరగతి లో విద్యార్థులను చేర్చుకొనుటకై తేది. 12.04.2026 (ఆదివారము) నాడు రాష్ట్ర వ్యాప్తముగా ప్రవేశ పరీక్ష నిర్వహించబడును. ఏ మండలములో ఆదర్శ పాఠశాలలు పనిచేయుచున్నవో ఆ పాఠశాలల యందు 12.04.2026 న ఉ. 10-00 నుండి 12-00 గం. ల వరకు ప్రవేశ పరీక్ష నిర్వహించబడును. ఈ ప్రవేశ పరీక్షకు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులు కోరబడుచున్నవి. ప్రవేశ పరీక్ష 5 వ తరగతి స్థాయిలో తెలుగు /ఇంగ్లీషు మీడియములల్లో నిర్వహించబడును. ఈ ఆదర్శ పాఠశాలల్లో బోధనామాధ్యమము ఆంగ్లములోనే ఉండును. ఈ పాఠశాలల్లో విద్యనభ్యసించుటకు ఎటువంటి ఫీజులు వసూలు చేయబడవు.

**ప్రవేశ అర్హతలు:**

1 ) <u>వయస్సు</u>: ఓ.సి., బి.సి. (OC, BC) కులాలకు చెందిన విద్యార్థులు 01.09.2014 - 31.08.2016 మధ్య పుట్టి ఉండాలి. యస్.సి., యస్.టి. (SC, ST) కులాలకు చెందిన విద్యార్థులు 01.09.2012 - 31.08.2016 మధ్య పుట్టి ఉండాలి.

2 ) సంబంధిత జిల్లాలల్లో ప్రభుత్వ లేక ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలల్లో నిరవధికంగా 2024-25 మరియు 2025-26 విద్యా సంవత్సరములలో చదివి ఉండాలి. 2025-26 విద్యా సంవత్సరములో 5 వ తరగతి చదువుతూ ప్రమోషన్ అర్హత పొంది ఉండాలి.

3) దరఖాస్తు చేయడానికి ముందుగా వివరాలతో కూడిన సమాచారపత్రము కొరకు www.cse.ap.gov.in or www.apms.apcfss.in లభించును.

4 ) <u>దరఖాస్తు చేయు విధానము</u>: అభ్యర్థులు పై అర్హత పరిశీలించి సంతృప్తి చెందిన తర్వాత తేది:23-02-2026 నుండి 31-03-2026 వరకు net banking/ credit/debit card ఉపయోగించి Payment Gateway ద్వారా పరీక్ష రుసుము చెల్లించిన తరువాత వారికి ఒక జర్నల్ నెంబరు కేటాయించబడును. ఆ జర్నల్ నెంబరు ఆధారముగా www.cse.ap.gov.in / www.apms.apcfss.in లో దరఖాస్తు చేసుకోవలెను. (Online)

5 ) <u>పరీక్షా రుసుము</u> : O C మరియు B C లకు: రూ. 200/- (అక్షరాల రెండు వందల రూపాయలు మాత్రమే) SC మరియు ST లకు రూ.125/- (అక్షరాల ఒక వంద ఇరువది ఐదు రూపాయలు మాత్రమే)

6) 6 వ తరగతి ప్రవేశమునకు పై ప్రవేశ పరీక్షల్లో OC మరియు BC విద్యార్థులు 35 మార్కులు S C మరియు S T విద్యార్థులు కనీసం 30 మార్కులు పొందియుండవలెను.

7 ) ప్రవేశములు, ప్రతిభ ఆధారముగా (అనగా ప్రవేశ పరీక్షలో పొందిన మార్కుల ఆధారముగా) మరియు రిజర్వేషన్ రూల్స్ ప్రకారము ఇవ్వబడును.

8) ప్రవేశపరీక్షా ప్రశ్నాపత్రము Objective Type లో వుండును. ఇతర వివరములకు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ ను గాని లేక సంబంధిత జిల్లా విద్యాశాఖాధికారిని/ మండల విద్యాశాఖాధికారిని గాని సంప్రదించగలరు.

**Vijay Rama Raju V I.A.S**
(శ్రీ. వి.విజయ్ రామరాజు, ఐ.ఎ.ఎస్.,)
డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్
ఆంధ్రప్రదేశ్

Digitally signed by
VIJAY RAMA RAJU V
Date: 19-02-2026
12:37:12